# సంఖ్యా కాండము 9వ అధ్యాయము

## పస్కాపండుగ ఆచరణ

1 ఐగుప్తుదేశములో నుండి వారు వచ్చిన తరువాత రెండవ సంవత్సరము మొదటి నెలలో యెహోవా సీనాయి అరణ్యమందు
మోషేకు ఈలాగు సెలవిచ్చెను 2 ఇశ్రాయేలీయులు పస్కాపండుగను దాని నియామకకాలమందు ఆచరింపవలెను. 3 దాని నియామక
కాలమున, అనగా ఈ నెల పదునాలుగవ దినమున సాయంకాలమందు దానిని ఆచరింపవలెను; దాని కట్టడలన్నిటినిబట్టి దాని విదుల
న్నిటినిబట్టి మీరు దానిని ఆచరింపవలెను. 4 కాబట్టి మోషే పస్కాపండుగను ఆచరింపవలెనని ఇశ్రాయేలీయులతో చెప్పగా వారు
సీనాయి అరణ్యమందు మొదటి నెల పదునాలుగవ దినమున సాయంకాలమందు పస్కాపండుగ సామాగ్రిని సిద్ధపరచుకొనిరి.
5 యెహోవా మోషేకు ఆజ్ఞాపించిన సమస్తమును ఇశ్రాయేలీయులు అతడు చెప్పినట్లే చేసిరి. 6 కొందరు నరశవమును ముట్టుటవలన
అపవిత్రులై ఆ దినమున పస్కాపండుగను ఆచరింపలేకపోయిరి. 7 వారు ఆ దినమున మోషే అహరోనుల ఎదుటికి వచ్చి మోషేతో –
నరశవమును ముట్టుటవలన అపవిత్రులమైతిమి; యెహోవా అర్పణమును దాని నియామకకాలమున ఇశ్రాయేలీయులమధ్యను అర్పింప
కుండునట్లు ఏల అడ్డగింపబడితిమని అడుగగా 8 మోషే – నిలువుడి; మీ విషయములో యెహోవాలో యేమి సెలవిచ్చునో నేను తెలసి
కొందునని వారితో అనెను. 9 అప్పుడు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను– నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము 10– మీలోగాని
మీ వంశములలోగాని ఒకడు శవమును ముట్టుటవలన అపవిత్రుడైనను, దూరప్రయాణము చేయుచుండినను, అతడు యెహోవా పస్కా
పండుగను ఆచరింపవలెను. 11 వారు రెండవనెల పదునాలుగవ దినమున సాయంకాలమున దానిని ఆచరించి పొంగనివాటితోను
చేదు ఆకుకూరలతోను దానిని తినవలెను. 12 వారు మరునాటివరకు దానిలో కొంచెమైనను మిగలనీయవలదు; దానిలోనిది ఒక్క
యెముకనైనను విరువవలదు; పస్కాపండుగ విషయమైన కట్టడలన్నిటిని బట్టి వారు దానిని ఆచరింపవలెను. 13 ప్రయాణములో ఉండని
పవిత్రుడు పస్కాను ఆచరించుట మానిన యెడల ఆ మనుష్యుడు తన జనులలోనుండి కొట్టివేయబడును. అతడు యెహోవా అర్పణమును
దాని నియామక కాలమున అర్పింపలేదు గనుక ఆ మనుష్యుడు తన పాపమును తానే భరింపవలెను. 14 మీలో నివసించు పరదేశి
యెహోవా పస్కాను ఆచరింప గోరునప్పుడు అతడు పస్కా కట్టడచొప్పున దాని విధినిబట్టియే దానిని చేయవలెను. పరదేశికిని మీ
దేశములో పుట్టినవానికిని మీకును ఒకటే కట్టడ ఉండవలెను.

**Numbers 9**: ***Of the Passover.*** 9:1 And the LORD spake unto Moses in the wilderness of Sinai, in the first month
of the second year after they were come out of the land of Egypt, saying, 9:2 Let the children of Israel also keep the passover at
his appointed season. 9:3 In the fourteenth day of this month, at even, ye shall keep it in his appointed season: according to all the
rites of it, and according to all the ceremonies thereof, shall ye keep it. 9:4 And Moses spake unto the children of Israel, that they
should keep the passover. 9:5 And they kept the passover on the fourteenth day of the first month at even in the wilderness of
Sinai: according to all that the LORD commanded Moses, so did the children of Israel. 9:6 And there were certain men, who
were defiled by the dead body of a man, that they could not keep the passover on that day: and they came before Moses and
before Aaron on that day: 9:7 And those men said unto him, We *are* defiled by the dead body of a man: wherefore are we kept
back, that we may not offer an offering of the LORD in his appointed season among the children of Israel? 9:8 And Moses said
unto them, Stand still, and I will hear what the LORD will command concerning you. 9:9 And the LORD spake unto Moses,
saying, 9:10 Speak unto the children of Israel, saying, If any man of you or of your posterity shall be unclean by reason of a dead
body, or *be* in a journey afar off, yet he shall keep the passover unto the LORD. 9:11 The fourteenth day of the second month at
even they shall keep it, *and* eat it with unleavened bread and bitter *herbs.* 9:12 They shall leave none of it unto the morning, nor
break any bone of it: according to all the ordinances of the passover they shall keep it. 9:13 But the man that *is* clean, and is not
in a journey, and forbeareth to keep the passover, even the same soul shall be cut off from among his people: because he brought
not the offering of the LORD in his appointed season, that man shall bear his sin. 9:14 And if a stranger shall sojourn among you,
and will keep the passover unto the LORD; according to the ordinance of the passover, and according to the manner thereof, so
shall he do: ye shall have one ordinance, both for the stranger, and for him that was born in the land.

## మేఘము ననుసరించి ఇశ్రాయేలీయుల ప్రయాణము

15 వారు మందిరమును నిలువబెట్టిన దినమున మేఘము సాక్ష్యపు గుడారములోని మందిరమును కమ్మెను; సాయంకాలము
మొదలుకొని ఉదయము వరకు అగ్నివంటి ఆకాశము మందిరము మీద నుండెను. 16 నిత్యమును ఆలాగే జరిగెను. మేఘము మందిర
మున కమ్మెను; రాత్రియందు అగ్నివంటి ఆకారము కనబడెను. 17 ఆ మేఘము గుడారము మీదనుండి పైకెత్తబడునప్పుడు ఇశ్రా
యేలీయులు ప్రయాణమైసాగిరి; ఆ మేఘము ఎక్కడ నిలిచెనో అక్కడనే ఇశ్రాయేలీయులు తమ గుడారములను వేసికొనిరి. 18 యెహోవా
నోటిమాట చొప్పున ఇశ్రాయేలీయులు ప్రయాణమైసాగిరి, యెహోవా నోటిమాట చొప్పునవారు తమ గుడారములను వేసికొనిరి. ఆ
మేఘము మందిరముమీద నిలిచియుండిన దినములన్నియు వారు నిలిచిరి. 19 ఆ మేఘము బహుదినములు మందిరముమీద నిలిచిన

యెడల ఇశ్రాయేలీయులు యెహోవా విధి ననుసరించి ప్రయాణమును చేయకుండిరి. 20 మేఘము కొన్ని దినములు మందిరముమీద
నిలిచినయెడల వారును నిలిచిరి; యెహోవా నోటిమాట చొప్పుననే నిలిచిరి, యెహోవా నోటిమాట చొప్పుననే ప్రయాణము చేసిరి.
21 అలాగే మేఘము సాయంకాలము మొదలుకొని ఉదయమువరకు నిలిచిన యెడల ఉదయమందు ఆ మేఘము పైకెత్తబడగానే వారు
ప్రయాణము చేసిరి. పగలేమి రాత్రియేమి ఆ మేఘము పైకెత్తబడినప్పుడే వారు ప్రయాణము చేసిరి. 22 ఆ మేఘము రెండు దినములు
గాని, ఒక నెలగాని, యేడాదిగాని తడుచేసి మందిరముమీద నిలిచినయెడల ఇశ్రాయేలీయులుప్రయాణము చేయక తమ గుడారములలో
నిలిచిరి. అది ఎత్తబడినప్పుడు వారు ప్రయాణము చేసిరి. 23 యెహోవా మాట చొప్పున వారు తమ గుడారములను వేసికొనిరి;
యెహోవా మాట చొప్పున వారు ప్రయాణముచేసిరి; మోషే ద్వారా యెహోవా చెప్పిన మాటనుబట్టి యెహోవా ఆజ్ఞననుసరించి నడిచిరి.

***The removals of the Israelites.*** 9:15 And on the day that the tabernacle was reared up the cloud covered the tabernacle,
*namely,* the tent of the testimony: and at even there was upon the tabernacle as it were the appearance of fire, until the morning.
9:16 So it was alway: the cloud covered it *by day,* and the appearance of fire by night. 9:17 And when the cloud was taken up
from the tabernacle, then after that the children of Israel journeyed: and in the place where the cloud abode, there the children of
Israel pitched their tents. 9:18 At the commandment of the LORD the children of Israel journeyed, and at the commandment of
the LORD they pitched: as long as the cloud abode upon the tabernacle they rested in their tents. 9:19 And when the cloud tarried
long upon the tabernacle many days, then the children of Israel kept the charge of the LORD, and journeyed not. 9:20 And *so* it
was, when the cloud was a few days upon the tabernacle; according to the commandment of the LORD they abode in their tents,
and according to the commandment of the LORD they journeyed. 9:21 And *so* it was, when the cloud abode from even unto the
morning, and *that* the cloud was taken up in the morning, then they journeyed: whether *it was* by day or by night that the cloud
was taken up, they journeyed. 9:22 Or *whether it were* two days, or a month, or a year, that the cloud tarried upon the tabernacle,
remaining thereon, the children of Israel abode in their tents, and journeyed not: but when it was taken up, they journeyed. 9:23
At the commandment of the LORD they rested in the tents, and at the commandment of the LORD they journeyed: they kept the
charge of the LORD, at the commandment of the LORD by the hand of Moses.